రోడ్డు తవ్విన వారిపై చర్యలు తీసుకోవాలి

రోడ్డుపై కాల్వల తవ్విన గుర్తు తెలియని వ్యక్తులు

బోథ్, సెప్టెంబర్ 29 : బోథ్ మండలం సొనాల నుంచి చింత ల్‌బోరి, వజ్జర్, పార్డి(కే) గ్రామాలకు వెళ్లే రోడ్డుపై సొనాల మలుపు వద్ద గుర్తు తెలియని వ్యక్తులు రోడ్డు తవ్వి వేశారు. ఆ రోడ్డు గుండా వచ్చే పోయే వారు ఇబ్బం దులకు గురవుతు న్నారు. తవ్విన వారిపై చర్యలు తీసుకొని, రోడ్డుకు మరమ్మతులు చేయాలని వాహనదా రులు కోరుతున్నారు.

గంజాయి సాగు చేయొద్దు

మాట్లాడుతున్న ఇచ్చోడ క్లస్టర్ సంజీవ్ నాయక్

ఇచ్చోడ, సెప్టెంబర్ 29 : రైతులు తమ పంట పొలాల్లో గంజాయి సాగు చేయొద్దని, ఇది చట్టరీత్యా నేరమని ఇచ్చోడ క్లస్టర్ సంజీవ్ నాయక్ అన్నారు. ఆదివారం గుబ్బా గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. గంజాయి సాగు చేస్తే భవిష్య త్‌లో ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు వర్తించవన్నారు. చట్టప రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ పటేల్ భీంరావ్, రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

తలమడుగు, సెప్టెంబర్ 29 : పల్లి(బీ) గ్రామానికి చెందిన ఆదివాసీ మెస్రం మారుతి భార్య ఇటీవల మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం మాజీ జడ్పీటీసీ గోక గణేశ్ రెడ్డి పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన కొడప లక్ష్మి మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్‌లు విఠల్, మల్కు, సొసైటీ డైరెక్టర్లు ప్రతాప్, లింగారెడ్డి, గంగన్న, రావుల నారాయణ, నర్సయ్య, బాబురావ్, రాజన్న ఉన్నారు.

ఎంఈవోకు సన్మానం

బోథ్, సెప్టెంబర్ 29 : బోథ్ ఎంఈవోగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పోశెట్టిని ఐటీడీఏ మాజీ డైరెక్టర్ మెస్రం భూమన్న శాలువాతో సన్మానించారు. సొనాల జడ్పీ హైస్కూల్‌లో పాఠాలు నేర్పించిన గురువును సన్మానించడం ఆనందంగా ఉందని మెస్రం భూమన్న తెలిపారు.

అవార్డు అందుకున్న వరలక్ష్మి

అవార్డు అందుకుంటున్న డైరెక్టర్ వరలక్ష్మి

భైంసా, సెప్టెంబర్ 29: హైదరాబాద్‌లో బియాండ్ పాఠశాల వారు దేశవ్యాప్తంగా వివిధ అంశాలలో పాఠశాలలు ఎంపిక చేసి అవార్డులను ప్రదానం చేశారు. ఆదివారం భైంసా తపోవన్ పాఠశాలకు చెందిన డైరెక్టర్ వరలక్ష్మి హైదరాబాద్‌లోని లెమన్ట్రీ ప్రీమియర్ హోటల్‌లో అవార్డు అందుకుంది. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు.

ఉరి వేసుకుని ఒకరి ఆత్మహత్య

ఎదులాపురం, సెప్టెంబర్ 29 : ఆర్థిక స్థోమత బాగా లేనందున మద్యానికి బానిసై ఓ వ్యక్తి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు రూరల్ ఏఎస్ఐ మారుతి తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. బంగారిగూడలో నివాసముంటున్న లింగాల కిరణ్(35) ప్రైవేట్ కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేసేవాడు. ఆర్థిక స్థోమత బాగాలేక మద్యానికి అలవాటు పడ్డాడు. శనివారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య శిరీష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ మారుతి తెలిపారు.

అమ్మవారి సేవలు రద్దు

బాసర, సెప్టెంబరు 29 : నిర్మల్ జిల్లా బాసర సరస్వతీ అమ్మవారి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వైదిక కార్యక్రమాలు రద్దు చేశామని ఆలయ అధికారులు తెలిపారు. అక్టోబర్ 3 నుంచి 11వ తేదీ వరకు అభిషేకం రద్దు, అక్టోబర్ 9వ తేదీన అక్షరాభ్యాసం తప్ప మిగతా అర్జిత సేవలు రద్దు, అక్టోబర్ 11 నుంచి 13వ తేదీ వరకు భక్తుల ద్వారా జరిపే చండీ హోమం, అక్టోబర్ 9వ తేదీన రద్దీ కారణంగా వీఐపీ పాస్‌లు రద్దు, 12వ తేదీ దసరా రోజు చండీహోమం పూర్ణహుతి తదుపరి అభిషేకం పూర్తి అగు వరకు ఉదయం గంటల వరకు అక్షరాభ్యాసములు నిలిపి వేసినట్లు పేర్కొన్నారు. భక్తులు గమనించి సహకరించాలన్నారు.

ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు

సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న వృద్ధులు

నిర్మల్ చైన్‌గేట్, సెప్టెంబర్ 29 : అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా నిర్మల్‌లోని వృద్ధాశ్రమంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వృద్ధులచే ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ కార్యాలయ సిబ్బంది మూర్తి, సూపర్‌వైజర్ విజయగౌరి, ఎఫ్ఆర్‌వో మధు సూదన్, మురళి, రాము పాల్గొన్నారు.

రఘునాథ్‌పూర్ సమీపంలో పొలం చుట్టు రైతులు ఏర్పాటు చేసుకున్న జాలి

పంట రక్షణకు రైతు పాట్లు

పంటల రక్షణ కోసం రైతులు పడారని పాట్లు పడుతున్నారు. అటవీ ప్రాంతంతో పాటు గ్రామాల సమీపంలో సాగు చేస్తున్న పత్తి, సోయా పంటలపై అడవి పందులు, కోతులు నష్టం కలిగిస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పందులు పత్తి కాయలు తినడంతో పాటు మొక్కలను ధ్వంసం చేస్తున్నాయి. కోతకు వచ్చిన సోయాబిన్, పంటను నాశనం చేస్తున్నాయి. పంటల రక్షణ కోసం రైతులు పాలాల చుట్టు వలలు ఏర్పాటు చేసుకుంటున్నారు. సోలార్ తీగలను పెట్టి కాపాల ఉంటున్నారు. అయినా పంటలు నాశనం చేస్తుండడంతో ఆందోళన చెందుతున్నారు.

- బోథ్, సెప్టెంబర్ 29

ఆదమరిస్తే.. అంతే సంగతి

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నార్నూర్ మండలం ఎంపల్లి గ్రామ సమీపం లోని కల్వర్టు అధ్వానంగా తయారైంది. ఈ రోడ్డు గుండా వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళ ఆదమరిస్తే..ప్రమాదం తప్పదంటూ ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదు. బైకులు జారీ పడుతున్నట్లు స్థానికులు పేర్కొంటు న్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు ప్రమాదం చోటు చేసు కోకముందే కల్వర్టుకు మరమ్మతులు చేపట్టాలని వేడుకుంటున్నారు.

-నార్నూర్, సెప్టెంబర్ 29

ఎంపల్లి గ్రామ సమీపంలో అధ్వానంగా తయారైన కల్వర్టు

మున్నూరు కాపు మిత్రమండలి కార్యకవర్గం ఎన్నిక

అధ్యక్షుడిని సన్మానిస్తున్న సంఘ సభ్యులు

భైంసా, సెప్టెంబర్ 29 : భైంసాలో మున్నూరు కాపు మిత్ర మండలి కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గాలి రవి, ప్రధాన కార్యదర్శిగా పెద్దకాపు గజ్జారాం, ఉపాధ్యక్షుడిగా రావుల పోశెట్టి, సంయుక్త కార్యదర్శిగా బిందెల శంకర్, కోశాధికారిగా కార్గం వినోద్ ఎన్నికయ్యారు. వీరిని పలువురు శాలువాలతో సన్మానించారు.

వ్యవసాయ అధికారులకు వీడ్కోలు

వ్యవసాయాధికారులను సన్మానిస్తున్న రైతులు, నాయకులు

కుంటాల, సెప్టెంబర్ 29 : మెదక్ జిల్లాకు బదిలీ అయిన వ్యవసాయా ధికారి సోమలింగా రెడ్డి, శ్రీధర్‌ను ఆదివారం మండలానికి చెందిన రైతులు శాలువాతో సన్మానించారు. సేవలందించిన అధికారులకు రైతులు కృతజ్ఞ తలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ పడకంటి దత్తు, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు రఘు, అగ్రోస్ నిర్వాహకులు రాకేశ్, జక్కుల ముత్యం, గజేందర్, ఉదయ్, సంతోష్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన పాత పల్లాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

ఖానాపూర్ రూరల్, సెప్టెంబర్ 29: ఖానాపూర్ మండలం పాత ఏల్లాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్ -17 వాలీబాల్ విభాగంలో పదో తరగతికి చెందిన విద్యార్థి మస్తాన్, అండర్ -14 కబడ్డీ విభాగంలో 8వ తరగతికి చెందిన విద్యార్థి బన్ని ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం రమాదేవి తెలిపారు. పాఠశాల పీడీ ఉపాధ్యాయుడు మచ్చేందర్, విద్యార్థులను సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడిగా కృష్ణకుమార్



పీఆర్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొమ్ము కృష్ణకుమార్, తిరుతోపు నర్సింహ స్వామి

ఎదులాపురం, సెప్టెంబర్ 29 : ఆదిలాబాద్‌లో రసవత్తరంగా సాగిన పీఆర్టీయూ టీఎస్ ఎన్నికల ఫలితాల్లో ఒకే ప్యానెల్‌కు చెందిన వారు గెలుపొందారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘ భవ నంలో ఎన్నికలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడిగా మరోసారి కొమ్ము కృష్ణకుమార్ విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా ఆయన ప్యానల్‌కు చెందిన తిరు తోపు నర్సింహస్వామి గెలుపొం దారు. మొత్తం 99 ఓట్లకు గాను అన్ని పోలయ్యాయి. అధ్యక్ష స్థానం కోసం పోటీ చేసిన కృష్ణకుమార్‌కు 57 ఓట్లు రాగా ఆయన ప్రత్యర్థిగా బరిలోకి దిగిన కుడాల రవీందర్‌కు 42 ఓట్లు వచ్చాయి. 15 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శులుగా పోటీ చేసిన తిరుతోపు నర్సింహస్వామికి 59 ఓట్లు రాగా ఇదే పద వికి మరో ప్యానెల్ నుంచి బరిలోకి దిగిన సూర్యకాంత్‌కు 40 ఓట్లు వచ్చాయి. మిగి లిన కార్యవర్గానికి సైతం ఎన్నికలు జరగగా ఇరు పక్షాలకు చెందిన వారు విజయం సాధించారు. ఫలితాలు వెలువడిన అనం తరం గెలుపొందిన ప్యానెల్‌కు చెందిన వారు సంబురాలు నిర్వహించారు.

ఉట్నూర్ వాసికి డాక్టరేట్

ఉట్నూర్ రూరల్, సెప్టెంబర్ 29 : ఉట్నూ ర్‌కు చెందిన సాడిగే రాజ్‌గోపాల్ 30 సంవ త్సరాలుగా సమాజ సేవ చేస్తున్నారు. ఆయన చేసిన సేవలను గుర్తించి ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ రిసెర్చ్ స్ఫూర్తి అకాడమీ ఆధ్వర్యంలో డాక్టరేట్ ఇన్ సోషల్ సర్వీస్ అవార్డును ఆదివారం ఆసి యా ఇంటర్నేషనల్ కల్చర్ రిసెర్చ్ యునివ ర్సిటీ హైదరాబాద్‌లో అందుకున్నారు. ఆయనను పలువురు అభినందించారు.

అవార్డు అందుకుంటున్న సాడిగే రాజ్ గోపాల్

నేడు బెల్లయ్యనాయక్ పర్యటన

ఉట్నూర్ రూరల్, సెప్టెంబర్ 29 : ఆదిలా బాద్ జిల్లాలో ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయ్ సోమవారం పర్యటించనున్నారు. ఉదయం 7 గంటలకు హైదరాబాద్ నుంచి బయ దేరి గుడిహత్నూర్‌కు చేరుకుంటారు. 11.30 గంట లకు గుడిహత్నూర్‌లో గిరిజన ప్రోడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సమావేశానికి హాజరుకానున్నారు. 12 గంటలకు కేస్లాపూర్‌కు వెళ్లనున్నారు. 12.45 గంట లకు ఉట్నూర్‌కు రానున్నారు. 1.00 గంటకు ఉట్నూర్‌లో రైతులతో సమావేశం, 2.15 గంటలకు పీవోతో సమావేశం కానున్నారు. 3.30 గంటలకు చిక్కి యూనిట్ పరిశీలించనున్నారు. అనంతరం 5.00గంటలకు హైదరాబాద్‌కు బయలుదేరను న్నారు.

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

బోథ్: ప్రతిభ కనబర్చిన గురుకుల విద్యార్థులు

బోథ్, సెప్టెంబర్ 29 : నిర్మల్ జిల్లాలో సెన్సే ధర్మరాజు మెమోరియల్ నేషనల్ కరాటే ఛాంపియన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మండల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈ పోటీల్లో మహా రాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి విద్యా ర్థులు పాల్గొన్నారు. బోథ్ గురుకుల విద్యార్థులకు కరాటే కటాస్ అనే విభాగంలో ఎనిమిది గోల్డ్ మెడల్స్, ఆరు సిల్వర్ మెడల్స్ సాధించారు. కరాటే మాస్టర్ రాజు, పీటీ అనూషను బోథ్ గురుకుల ప్రిన్సిపాల్ సంగీత, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

నేరడిగొండ, సెప్టెంబర్ 29 : జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మండల చిన్నారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పత కాలు సాధించారు. ఈ పోటీలు నిర్మల్‌లోని తిరుమల గార్డె న్‌లో నిర్వహించినట్లు మాస్టర్లు సురేశ్, అశోక్ తెలిపారు. కటా విభాగంలో అఖిల ప్రియ ప్రథమ బహుమతి గోల్డ్ మెడల్ సాధించగా, స్పారింగ్ విభాగంలో మూడో స్థానం సాధించింది. సోలంకి సచిన్ సిల్వర్ మెడల్ సాధించాడు. ఇండియన్ చీఫ్ చోటోకాన్ మాస్టర్ సుదర్శన్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో మాస్టర్లు శ్రీను, రాజేశ్వర్, రమేశ్ పాల్గొన్నారు.

ఖానాపూర్ రూరల్, సెప్టెంబర్ 29 : నిర్మల్‌లో సెన్సే ధర్మ రాజు మెమోరియల్ నేషనల్ కరాటే ఛాంపియన్ వారి ఆధ్వ ర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ఖానాపూర్ మండలం మస్కాపూర్ గ్రామంలోని కస్తూర్బా పాఠశాల విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించారు. ఈ పోటీల్లో ఆరిఫ్‌ఖాన్, శివకుమార్, నారాయణ, కీర్తన, హరిప్రియ, గౌతమి సాయికృష్ణ, సంజన, శాంతిప్రియ, అర్చన కావేరి, మాధవి గోల్డ్ మెడల్ సాధించారు.

ఖానాపూర్ రూరల్: గోల్డ్‌మెడల్ అందుకుంటున్న విద్యార్థులు నేరడిగొండ : చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న కరాటే అసోసియేషన్ మాస్టర్లు

మట్టిరోడ్డుకు మరమ్మతు

నార్నూర్, సెప్టెంబర్ 29 : మండలంలోని మలేపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని చిత్తగూడకు వెళ్లే మట్టి రోడ్డుకు ఆదివారం ఎంపీడీవో జవహర్‌లాల్ మర మ్మతు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ భారీ వర్షాలతో చిత్తగూడ మట్టిరోడ్డుతో పాటు వంతెన కోతకు గురికావడంతో మరమ్మతు చేపట్టామని తెలిపారు. బాబేఝరి చిత్తగూడ మరమ్మతు గురించి ప్రభుత్వానికి నివేదించామన్నారు. ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

చిత్తగూడ మట్టిరోడ్డుకు మరమ్మతులు చేయిస్తున్న ఎంపీడీవో

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సారంగాపూర్: 1998-99 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు



కుంటాల: జడ్పీఎస్ఎస్ కుంటాల 2003-04 విద్యార్థులతో పూర్వ ఉపాధ్యాయులు

ఎదులాపురం, సెప్టెంబర్ 29 : సొంగిడి గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుకున్న 2004-05 సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆది వారం ఆదిలాబాద్‌లోని తిరుమల క్లాసిక్ గార్డెన్‌లో ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. చిన్ననాటి జ్ఞాప కాలను నెమరువేసుకున్నారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న తమ తోటి మిత్రులను ఆపద సమయంలో ఆదుకునేందుకు డబ్బులు జమ చేసి ఇచ్చేందుకు నిర్ణ యించుకున్నారు. కార్యక్రమంలో సామ రూపేశ్ రెడ్డి, నగేశ్, జైపాల్, అరుణ్, అమరేందర్ రెడ్డి, దీపక్, అనిల్, గణేశ్, కవిత, శరణ్య, లలిత, అర్చన పాల్గొన్నారు.

సారంగాపూర్, సెప్టెంబర్ 29: సారంగాపూర్ మండలం కౌట్ల(బీ) గ్రామ సమీపంలో గల కరుణా కర్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం సారంగాపూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 1998-99 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. అప్పటి ఉపాధ్యాయులు రవిరాజ్, శేషాద్రి, గణపతి రెడ్డి, గఫార్, గోవిందరావు, పూర్వవిద్యార్థులు పాల్గొ న్నారు.

లక్ష్మణచాంద, సెప్టెంబర్ 29 : మండల కేంద్రం లోని ఉన్నత పాఠశాలలో 2004-05 విద్యా సంవత్స రంలో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆది వారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను కలుసుకొని సంతోషపడ్డారు.

కుంటాల, సెప్టెంబర్ 29 : కుంటాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04 విద్యా సంవత్స రంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. పూర్వ ఉపాధ్యాయులు దామోదర్, భూమన్న యాదవ్, జ్ఞానేశ్వర్, శంకర్, బీ లక్ష్మణ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: 2004-05 విద్యార్థులు

వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

ఎదులాపురం, సెప్టెంబర్ 29 : వినియోగదారుల హక్కు లపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని కన్జ్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రామగిరి హరిబాబు పేర్కొ న్నారు. ఆదివారం ఆదిలాబాద్‌లోని ఎన్టీఆర్ చౌరస్తాలో సీఆ ర్‌వో నూతన కార్యాలయాన్ని ప్రారంభించి కేక్ కట్ చేశారు. అనంతరం ఇక్కడి మహిళ ప్రతినిధులను సత్కరించి అభినం దనలు తెలిపారు. కార్యక్రమంలో సీఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివకుమార్, రాజేశ్, రాజు, మహిళా విభాగం ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి హేమవతి, షేక్ ఇర్ఫాన్, మల్లేశ్, గోలి శివ, బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ సొసైటీ అధ్యక్షుడు అజీజ్ పాల్గొన్నారు.

కుల నిర్మూలనకు పోరాడుదాం

ఎదులాపురం, సెప్టెంబర్ 29 : కుల నిర్మూలనకు పోరాడు దామని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జగన్ సింగ్ అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ స్థాపన 151వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఆదిలాబాద్‌లోని కుమ్రం భీం భవన్ సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యాలయంలో కుల నిర్మూలన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జగన్ సింగ్ మాట్లాడుతూ కుల నిర్మూలన పోరాటంలో కార్మికులు, కర్షకులు, యువకులు, విద్యార్థులు మహిళలు కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు కొడప సురేశ్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సాయికుమార్ అశోక్, పీవోడబ్ల్యు నాయకులు సీహెచ్ తారబాయి, ఐఎఫ్‌టీయూ నాయకులు మనోజ్ , కుమ్ర శత్రుఘన్, బుచ్చిరాం, సుందర్ సింగ్ పాల్గొన్నారు

భైంసాలో రెజ్లింగ్ పోటీలు

క్రీడాకారులతో సీఐ గోపీనాథ్

భైంసా, సెప్టెంబర్ 29 : భైంసాలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రెజ్లింగ్ అండర్ -14, 17 పోటీలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ గోపినాథ్ మాట్లా డుతూ క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయని, అంతే గాకుండా క్రీడల్లో పాల్గొనడం వలన మానసిక ప్రశాంతత కలు గుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రాధాన్యత ఉంటుం దన్నారు. కార్యక్రమంలో నిర్మల్ జిల్లా సెక్రటరీ రవీందర్ గౌడ్, రూరల్ సీఐ నైలు, ఎం శ్రీనివాస్, రమణ రావు, బుచ్చి రామా రావు, క్రీడాకారులు పాల్గొన్నారు.

గోల్డ్ మెడల్ అందుకున్న బాలుడికి సన్మానం

గోల్డ్‌మెడల్ అందుకున్న బాలుడికి సన్మానిస్తున్న స్మైల్ సొసైటీ సభ్యులు

ఎదులాపురం, సెప్టెంబర్ 29 : ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఆవరణలో స్మైల్ సొసైటీ ఆధ్వర్యంలో పేదలకు ఆదివారం అన్నదానం నిర్వహించారు. అలాగే ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ ద్వారా గోల్డ్ మెడల్ అందుకున్న పిట్టల్‌వాడకు చెందిన మాజీ సైనికుడు జీ రాజుజాహ్నవి దంపతుల నాలుగేళ్ల కుమారుడు సాయి లోహిత్‌ను స్మైల్ సొసైటీ సభ్యులు సన్మానించారు. చిన్న వయసులోనే బాలుడు ఇలాంటి ఘనత సాధించడం పట్ల అభినందించారు. కార్యక్రమంలో స్మైల్ సొసైటీ ప్రతినిధులు కేమ శ్రీకాంత్, సురేశ్, రామకృష్ణ, దత్తు పాల్గొన్నారు.

ఉద్యమకారులు ఏకం కావాలి

నిర్మల్ చైన్‌గేట్, సెప్టెంబర్ 29 : పార్టీలకతీతంగా ఉద్యమ కారులందరూ ఏకతాటి పైకి వచ్చి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చుకోవాలని తెలంగాణ ఉద్యమ కారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాసర్ల శ్రీశైలం అన్నారు. ఆదివారం నిర్మల్ ప్రెస్‌క్ల బ్‌లో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో టెంట్ల కింద కూర్చోని జైలుకు వెళ్లి ఉద్యమించిన వారిని గుర్తించి ప్రతి జిల్లాలో కమిటీలు వేస్తున్నామని తెలిపారు. కొంతమంది ఉద్యమకారులంటూ రాష్ట్ర కమిటీలను ఏర్పాటు చేసి వారే తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తింపు పొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. సమావేశంలో ఉద్యమకారుల సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్రావణ్‌నాయక్, నాయకులు ప్రశాంత్, చాకటి కిరణ్, డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు, సాయన్న, దేవేందర్, పాతర్ల హరీశ్, శ్రీనివాస్, నరహరి, హరి ప్రసాద్, నవీన్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్తులు

కుభీర్, సెప్టెంబర్ 29: కుభీర్ మండలం పల్సి గ్రామంలో ఆదివారం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలైన పోశెట్టి, సంతోష్‌తో పాటు హైస్కూల్ హెచ్ఎం దొంతుల సురేశ్‌ను గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కొట్టె హన్మాండ్లు, పబ్బు రాజు, శ్రీరాముల రాజేశ్, రాజ్‌కిరణ్, సంటెన్న, మెంచు రాములు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జోనల్ స్థాయికి ముథోల్ విద్యార్థులు ఎంపిక

ముథోల్, సెప్టెంబర్ 29 : భైంసాలో స్కూల్ గేమ్స్ ఫెడరే షన్స్ నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో జరిగిన రెజ్లింగ్ అండర్ -14, 17 బాలబాలికల ఎంపిక పోటీలో ముథోల్ ఉన్నత పాఠశా లకు చెందిన అభిషేక్ (పదో తరగతి) జోనల్ స్థాయికి ఎంపికై నట్లు పీడీ శ్రీనివాస్ తెలిపారు. అలాగే 27న సిర్గాపూర్‌లో జరి గిన అండర్ 14 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కబడ్డీ పోటీలో 7వ తరగతి చదువుతున్న మహేందర్ సాయినాథ్ ప్రతిభ కనబరిచి జోనల్ స్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. వీరిని ఉపాధ్యా యులు అభినందించారు.

జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థిని..

అమృత వర్షిణి

నర్సాపూర్ (జీ), సెప్టెంబర్ 29 : దిలావర్‌పూర్ మండలంలోని ప్లేర్ హైస్కూల్ సిర్గాపూర్‌లో జరిగిన మండల స్థాయి కబడ్డీ పోటీల్లో అరవింద హైస్కూల్ నర్సాపూర్ (జీ)కి చెందిన విద్యార్థి సుదాగోన అమృత వర్షిణి ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ప్లేర్ హైస్కూల్ మేనేజర్ మెంట్ కుంట నర్సింహారెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ మగ్గిడి భోజా రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.